

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 301 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 28, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ఆత్మగౌరవంలో.. అద్భుతవంతులు !

నిజాయితీని కాపాడడంలో నిలువెత్తు ఆదర్శప్రాయులు
గౌరవప్రదమైన హెూదాకు అన్ని విధాల సమర్థులు
(డిజిపి శివధర్ రెడ్డి) గొప్ప మనస్సు కలవారు
వేల అధికారులలో తనోక్కరు ప్రత్యేకవంతులు
వృత్తిపరంగా చెక్కుచెధరని మహెూన్నత పోలీస్ అధికారి
సమస్యల పరిష్కార మార్గాలను సునాయాసంగా అంచనా వేయగల ఉన్నత అధికారులలో మేటి
తెలంగాణ పోలీస్ బాస్‌కు దక్కిన గౌరవాన్ని చూసి మురిసిపోతున్న పేద ప్రజలు
ఇంటలిజెన్స్ వ్యవస్థను ఒంటి చేత్తో నడిపించిన ఘనులు
రాష్ట్ర రాజకీయాలపై ఏక చెత్రాధిపతిలా సమాచారాన్ని సేకరించారు.
అన్ని వర్గాలకు న్యాయం చేయడమే తన బాధ్యతగా భావిస్తారు.
పదవీ విరమణ సమీపంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేర్చి తీర్చగలరు.
రాష్ట్ర పోలీస్ శాఖకు గౌరవ ప్రధాలను తెచ్చి పెట్టడమే పోలీస్ బాస్ లక్ష్యం
డాక్టర్ బరిగెల శివ





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

రాష్ట్ర పోలీస్ శాఖలో నూతన ఉత్తేజం నెలకొన్నదని డాక్టర్ బరిగెల శివ అన్నారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాస్ డిజిపి శివదర్ రెడ్డి అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి బాధ్యతలకు సంబంధించిన ఉత్తర్వులను స్వీకరించాక తెలంగాణ పోలీస్ అధికారులలో ఒక్కసారిగా ఆనందం వెల్లువిరిసిందన్నారు.రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలనే మేటి సహృదయ భావం కలిగిన అధికారులలో డీజీపి శివధర్ రెడ్డి ప్రధానులుగా నిలిచిపోగలరన్నారు. ఎంతో ఉన్నత భావాలు కలిగిన అధికారిగా తను ప్రత్యేకమన్నారు. తనకు దక్కిన సదవకాశాన్ని పూర్తిస్థాయిలో సఫలీకృతం చేసి నిరూపించుకోవడానికి ఎంతగానో గర్వపడుతున్నారన్నారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

## నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

హైదరాబాద్,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):

తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదలు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## వృద్ధురాలి అంత్యక్రియలకు వాగు అడ్డంకి

**వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో ఘటన**

వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం సిరిపురం గ్రామానికి చెందిన నిమ్మగళ్ళ పెంటమ్మ (80) కన్నుమూశారు. ఆమె మృతదేహాన్ని ఖననం చేసేందుకు స్మశాన వాటికకు తరలించేటపుడు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గ్రామం పక్కనే ఉన్న వాగు, ఉధృతంగా ప్రవహించడం వల్ల మార్గం పూర్తిగా తెగిపోయింది. దీంతో మృతదేహాన్ని స్మశానానికి తీసుకెళ్లడం కష్టంగా మారింది. చివరికి ట్రాక్టర్ సాయంతో వాగును దాటించి, బంధువులు గ్రామస్తుల సహకారంతో అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ ఘటనతో



గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




## మరణించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాల సత్వర సెటిల్మెంట్

బ్యాంకులకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్బీఐ

4




5

## బతుకమ్మ ఉత్సవంతో ప్రకృతి ఆరాధన

బుద్ధభవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు
ముఖ్య అతిథిగా హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్

## టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు
మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు
క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..సహాయక చర్యలకు ఆదేశం
ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

2



## బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

బిసిలకు నలబై రెండు శాతం రిజర్వేషన్లు అడ్డుకోవద్దు
మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

2

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# ఆత్మగౌరవంలలో అద్భుత వంతులు

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన సమస్యలుగా పేరుకుపోయిన కేసుల పట్ల అత్యంత ప్రభావిత వంతమైన ఆలోచన శక్తితో కూడిన పరిష్కార మార్గాలను కనుగొనుటలో ప్రధాన భూమిక పోషించనున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం శాంతి భద్రతల పరిరక్షణ ప్రధాన భూమిక నిలుస్తుండగా శాంతిభద్రతల రక్షణ కొరకు సంపూర్ణమైన జ్ఞానంతో ప్రణాళికలను సిద్ధం చేసుకుని అమలుపరిచే విధంగా తీవ్ర కృషి చేస్తుండడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యలు ఉన్నత స్థాయిలో పెరిగిపోతుండగా ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడం కోసం ప్రత్యేకమైన శ్రద్ధ చూపే విధంగా రాష్ట్ర పోలీస్ బాస్ కృషి చేయగలరని నమ్మకం ప్రజల లోపల బలంగా ఉందన్నారు.హైదరాబాదు లాంటి మహా జంట నగరాలలో ట్రాఫిక్ సమస్యలతో పాటు డ్రగ్స్ లాంటి సమస్యలు సమాజంపై తీవ్రమైన ప్రభావం చూపిస్తున్నాయని వాటిని పరిష్కరించుకోవడం కోసం డిజిపి శివధర్ రెడ్డి ప్రత్యేకమైన వ్యూహరచనలను అమలుపరచగలరని బలమైన విశ్వాసం కలదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో నమోదు చేయబడుతున్న కేసులు ఎక్కువగా ఎలాంటి సమస్యలను ప్రభావితం చేస్తున్నాయో వాటిపై ప్రత్యేక దృష్టి సారించి న్యాయపరమైన కేసులపై విచారణ అంశాలు తార్మర్ కాకుండా కేవలం శాంతిభద్రతలను మాత్రమే రక్షించే విధంగా పోలీసు వ్యవస్థను ముందుకు నడిపించగలరనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపగలరని ఆశిస్తున్నామన్నారు సామాన్య ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా పోలీస్ బాస్ చూసుకోగలరని నమ్మకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటనుండే ప్రజల్లో బలంగా చేరిపోయిందన్నారు.ప్రజలకు పోలీసు వ్యవస్థపై బలమైన నమ్మకం ఏర్పడే విధంగా ముమ్మర కసరత్తులు చేయగలరని విశ్వాసం ప్రకటించారు.ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలబడే ఉన్నతమైన అధికారులలో తెలంగాణ పోలీస్ బాస్ ది ప్రత్యేకమైన గుర్తింపు కలదన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సోషల్ మీడియా సృష్టిస్తున్న విద్వాంసాలు అంతా ఇంతా కాదని సామాన్యులను మొదలుకొని ఉన్నతమైన వ్యక్తుల వరకు వ్యక్తిగత మనోభావాలను దెబ్బతీసే విధంగా తీవ్రమైన ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. మహిళల మనోభావాలు దెబ్బతినకుండా సోషల్ మీడియాను సరైన పద్ధతిలో ఉపయోగించుకొనుటకు ప్రజారక్షణార్థం సోషల్ మీడియా ఆకృత్యాలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి చర్యలు తీసుకోగలరని బలమైన విశ్వాసం ప్రజలకు ఉందన్నారు.ఏ రాష్ట్రంలోనైనా ఏ ప్రభుత్వ సంస్థలలోనైనా అధికారులు ప్రభుత్వంపై ఆధారపడి పనిచేయగలరని తెలుపుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మాత్రం తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాస్ డిజిపి శివధర్ రెడ్డి దానికి పూర్తి భిన్నంగా ప్రభుత్వమే ఒక రకంగా తనపై ఆధారపడే విధంగా వ్యూహరచనలు సిద్ధపరిచి తన ఉన్నతమైన స్థానానికి సంపూర్ణమైన న్యాయం చేయగలరని విశ్వాసం ప్రకటించారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థపై సామాన్యులకు కాస్తంత విశ్వాసం సన్నగిల్లిందని దానితోపాటు రాజకీయ ఒత్తిళ్లకు సంబంధించిన కేసులు ఎక్కువగా పెరిగిపోతున్నాయని వాటితో పాటు గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను ఉపయోగించే యువత సంఖ్యకు సంబంధించిన కేసులు పెరిగిపోతున్నాయని వాటితో పాటు దొంగతనాలకు సంబంధించిన కేసులు అత్యాచారాలకు సంబంధించిన కేసులురాజకీయ వైరుధ్యాలకు సంబంధించిన కేసులు ఎక్కువగా పెరిగిపోయాయని వాటన్నింటినీ తనదైన శైలిలో నియంత్రించడం కోసం తెలంగాణ రక్షణ తన రక్షణగా తెలంగాణ శాంతిభద్రతలను రక్షించడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ తెలంగాణ శాంతి భద్రతల పరిరక్షణను తన బుజస్కందాలపై వేసుకొని ఇంతకు ముందు విధంగానైతే తెలంగాణ ఇంటెలిజెన్స్ వ్యవస్థకు సంపూర్ణమైన న్యాయం చేసి వన్నె తెచ్చిపెట్టారో తెలంగాణ రాష్ట్ర డిజిపి స్థానానికి అంతకన్నా ఎక్కువగా న్యాయం చేసి తన వ్యక్తిగ ప్రతిష్టతో పాటు ప్రభుత్వ ప్రతిష్టను ప్రభుత్వ గౌరవాన్ని తెలంగాణ ప్రజల మధ్యన నిలబెట్టడం కోసం నిరంతరంగా నిర్విరామం లేకుండా కృషి చేయగలరని బలమైన సంకల్పం మా అందరికీ ఉందన్నారు.

**తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపి బి శివధర్ రెడ్డి నిర్వహించిన అధికారిక హోదాలు పొందుకున్న అవార్డులు పరిశీలించినచో..**

పూర్తి పేరు : బత్తుల శివధర్ రెడ్డి

బ్యాచ్ సేవా ప్రారంభం : 1994–బ్యాచ్ ఐపీఎస్

వారం ఇతర పేరు : వ్యవహారాల్లో " బి. శివధర్ రెడ్డి" అనే పేరుతో ప్రసిద్ధి

జన్మ తేదీ : 28 ఏప్రిల్ 1966 (ఐపీఎస్ ఎమెనల్ జాబితాలో నమోదు)

దేశీయ స్థానం స్థానిక ప్రాంతం తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు బీ టూలే కాలాన్ గ్రామం, రంగారెడ్డి జిల్లా

విద్యార్హత : ఎల్.ఎల్.బి, ఉస్మానియా విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా ఉస్మానియా యూనివర్సిటీ)

వృత్తి ప్రారంభం: విద్యార్థి స్థాయిలో న్యాయవాది (అడ్వకేట్)గా కొంతకాలం బెంచుకొని, ఆ తర్వాత సివిల్ సర్వీస్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఐపీఎస్‌లో చేరారు.

పదోన్నతుల వృత్తి గమనము, కీలక బాధ్యతలు

శివధర్ రెడ్డి తన ఐపీఎస్ యాత్రలో అనేక కీలక పోస్టులు చేపట్టారు

**కాలం సందర్భం బాధ్యత ఆపరేషన్ ముఖ్య వివరాలు**

ప్రాథమిక ఏఎస్పీ స్థాయి అనకాపల్లి, నర్సిపట్నం, చింతపల్లి ఉప విభాగాల్లో ఏఎస్పి ఆంధ్రప్రదేశ్ (మునుపటి ఏపీ)లో సేవ ప్రారంభం

అడిషనల్ ఎస్పీ గ్రీహౌండ్స్ బలగాల్లో స్క్వాడ్రన్ కమాండర్‌నక్సలు ఇసోపరస్థితులలో ముఖ్య పాత్ర

ఎస్పీ స్థాయి బాధ్యతలు నల్గొండ శ్రీకాకుళం నెల్లూరు గుంటూరు జిల్లాల ఎస్పీ ఆ జిల్లా స్థాయి పోలీస్ వాహకత్వం

మెక్కా మసీదు పేలుడు అనంతరం హైదరాబాద్ డీసీపి(సౌత్ జోన్) 2007 లో జరిగిన మసీదు పేలుడు, ఆ తర్వాత శాంతిభద్రత నిర్వహణ

ఎస్ఐబి ఏసీబీస్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్, యాంటీ కరప్షన్ బ్యూరో పోస్టులు అక్రమాలు,దర్యాప్తుల విధులు

వైజాగ్ (విశాఖపట్నం సీపీ (కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాఖపట్నం) సముద్రతర ప్రాంతాల్లో పోలీస్ నిర్వహణ

తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ 2014–2016,తరువాత 2023 నుండితెలంగాణ ఆవిర్భావం తర్వాత మొదటి చీఫ్‌గా నియామకం

విధిమార్పులు ఇతర ఐజిపి పర్సనల్ వింగ్ అడిషనల్ డీజీపీ రైల్వే,రోడ్ సేఫ్టీ విభాగం ఉద్యోగ నిర్వహణ, ట్రాఫిక్, రహదారి భద్రత బాధ్యతలు

**డీజీపీ నియామకం..**

సెప్టెంబర్ 26, 2025 న తెలంగాణ ప్రభుత్వం ఒక ఉత్తర్వురు ను విడుదల చేసింది,అందులో బి.శివధర్ రెడ్డిను డిజిపి (కోఆర్డినేషన్ ) గా నియమించి, మొత్తం అదనపు బాధ్యతలతో డిజిపి (హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్)గా బాధ్యతలు చేపట్టాలని చెప్పింది. ఆయన మాజీ డిజిపి జితేందర్ (మునుపటి) ను భర్తీ చేస్తాడు,మాజీ డిజిపి జితేందర్ సెప్టెంబర్ 30, 2025 న పదవీ విరమణ పొందనున్నాడు. ఈ నియామక ప్రక్రియలో ఆయన పై ప్రత్యర్థులతో పాటు సీవీ ఆనంద్ (1991–బ్యాచ్ ఐపీఎస్) రవి గుప్తా (1990–బ్యాచ్ ఐపీఎస్) కూడా పరిశీలనలో ఉన్నారు. ఈ నియామకం "ఇన్–చార్జ్ డీజీపీ" (ఇంచార్జ్) గా ఉండవొచ్చు, ఎందుకంటే గతంలో కూడా తెలంగాణ ప్రభుత్వాలు పూర్తి స్థాయి డీజీపి స్థానానికి "ఇన్–చార్జ్" అధికారులను నియమించాయి.

**విశిష్ట కృతులు, జాతీయ గుర్తింపు**

సరళత, సమర్థతలతోపాస్పోర్ట్ వెరిఫికేషన్ వ్యవస్థ (తెలంగాణ పోలీసులు రూపొందించిన వెరీ ఫాస్ట్ / సత్యాపాన్ సాఫ్ట్‌వేర్) ద్వారా తెలంగాణ పోలీస్ విభాగం అత్యల్ప సమయంలో పరీక్షలు పూర్తి చేసి, ఈ పనిలో జాతీయ గుర్తింపు పొందింది. 2025లో మినిస్టర్ అవుట్‌రీస్ విభాగం నుంచి సర్టిఫికెట్ ఆఫ్ రికగ్నైషన్ (ఆధారము ప్రజాస్వామిక సేవల కారణంగా 2020లో ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ డిస్టింగ్యుష్డ్ సర్వీస్ అవార్డు లభించగా,2002లో పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రి అవార్డును కూడా పొందారు. 2016 లో ఇంటెలిజెన్స్ చీఫ్ నుండి తొలగించి ఐజిపి (పర్సనల్ ) గా మార్చటం ఒక చర్చనీయ అంశంగా నిలిచింది. "క్యాష్ ఫర్ వోట్ " స్కాంలో ఆయన జప్తు పట్టుకున్న కేసుల్లో పాత్రపై ప్రశ్నలు వెలువడ్డాయి. కొన్ని రాజకీయ వర్గాలు ఆయనను "బులోచ్ (బ్లూ ఐడ్) అధికారితో" పోల్చి, విధుల్లో ప్రామాణికతను గమనించారని అంటున్నారు. డీజీపి బాధ్యతలు అలానే ఉండబోతున్నాయి. కానీ, ఆయన పదవీవిరమణ సమీపంలో ఉండటం (2026 ఏప్రిల్ లో) ఒక పరిమితి. ఉద్యమాల పని,రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పోలీస్ లో బలమైన సంస్కరణలు నిర్వహించడంలో అవకాశాలు విస్తృతంగా ఉన్నాయి. పరిపాలనా విధులలో సమన్వయం,పోలీస్ శాఖల అదనపు బాధ్యతలు,క్రిమినల్ ప్రభావ శక్తి, రహదారి ట్రాఫిక్ నియంత్రణ వంటి విభిన్న విభాగాల్లో ఒత్తిడులు ఎదురవచ్చు.

# కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర






**వచ్చే ఎన్నికల్లోరేవంత్ కొడంగల్ పోటీ అనుమానమే**
**బిఆర్ఎస్‌లో చేరిన పలువురితో కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ) :**

వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ– చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు–కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు–కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు–న్నారని మాజీ మంత్రి కేటీ–ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎ÷–లాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు–తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

**31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు**
**మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు**
**క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు**
**ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..సహాయక చర్యలకు ఆదేశం**
**ఘటనపై ప్రధాని మోడీ దిగ్భాంతి**

**చెన్నై,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ):**

తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు– తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు– చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు–చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు– సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు– తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇదిలావుటే పరిస్థితిని సమీక్షించేందుకు నేడు కరూర్‌కు సిఎం స్టాలిన్ రానున్నారు.

# బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దు

**బిసిలకు నలబై రెండు శాతం రిజర్వేషన్లు అడ్డుకోవద్దు**
**మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ):**

బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు బలహీనవర్గాల నోటికాడి ముద్ద లాగవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న తమ సంకల్పానికి ఎవరూ అడ్డుపడ వద్దని ఆయన కోరారు. పది శాతం ఇడబ్లుఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు ఎవరూ వ్యతిరేకించ లేదని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. బిసిలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లకు ఎటు–వంటి నష్టం జరగదని అన్నారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల సర్వే నిర్వహించిందని ఆయన తెలిపారు. కుల గణన సర్వే ఆధారంగా ఎవరెంత ఉన్నారో తెలుసుకుని రిజర్వేషన్లు అమలు చేయడానికి సబ్ కమిటీ– వేసి నలభై రెండు శాతం రిజర్వేషన్లు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నదని, ఆ తర్వాత అసెంబ్లీ, కౌన్సిల్‌లో చర్చించి అన్ని పార్టీల మద్దతు కూడగట్టామని అన్నారు. దానిని గవర్నర్‌కు పంపించడం జరిగిందని, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రం ఆమోదించిన బిల్లులు మూడు నెలల పాటు– పెండింగ్‌లో ఉంటే ఆ తర్వాత వాటిని చట్టాలుగా అమలు చేసుకోవడానికి వీలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమిళనాడులో అరవై శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. చట్టాలు, న్యాయాల పట్ల తమకు గౌరవం ఉందన్నారు. బిసిలకు ప్రభుత్వం అండగా ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

## బిసి రిజర్వేషన్లపై జివో.. హైకోర్టులో విచారణ

హైదరాబాద్,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ): బీసీ రిజర్వేషన్ జీవో పై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు . అయితే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున వర్చువల్‌గా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 286 కింద 50శాతం మించరాదని పిటిషనర్స్ వాదించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని న్యాయవాది మయూర్ రెడ్డి గుర్తుచేశారు. కాగా, అసెంబ్లీలో బీసీ బిల్ కోసం తీర్మానం చేశామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గవర్నర్ దగ్గర బిల్ పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ తీర్మానం ఫైనల్ చేసిందని.. అసెంబ్లీకి ఆ అధికారం ఉందని ఏజీ ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అవసరం లేదని ఏజీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏజీకి 15 నిమిషాలు సమయం ఇచ్చింది హైకోర్టు. ప్రభుత్వం నిర్ణయం చెప్పాలని ఆదేశించింది. అక్టోబర్ 8వ తేదీ వరకు ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చిన మెరిట్ ప్రకారం కేసు విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఆడబిడ్డలపెళ్లికి రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూతే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్




**పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**గెలిచిన నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉన్న**

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న కూడా సంక్షేమ పథకాలు అమలులో జాప్యం లేదు**

**వ్యక్తిని వ్యవస్థను చూసి కాదు అభివృద్ధిని చూసి ఆదరించండి**

**రాజకీయ లబ్ధి కోసం పేద ప్రజలను అస్త్రంగా మలుచుకుంటున్న ప్రతిపక్ష నాయకులు**

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు విశ్వసించి గెలిపించిన రోజు నుంచే ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యలను వింటూ, అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానని. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి రాజీ పడటం లేదని,పేదల కోసం, అణగారిన వర్గాల కోసం, ప్రతి కుటుంబం గౌరవంగా జీవించేందుకు కృషి చేస్తోందని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం నందు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు 33 మందికి రూ. 33,03,828 (ముప్పై మూడు లక్షల మూడు వేల ఎనిమిది వందల ఇరువై ఎనిమిది రూపాయల) విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 5 చెక్కులు 1.75 (ఒక లక్ష డెభై ఐదు వేల) రూపాయల విలువ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... పేదల పెళ్లిళ్ల భారం తగ్గించడానికి కల్యాణలక్ష్మి %-% షాదీ ముబారక్ పథకాలు ఆశీర్వాదం అవుతున్నాయి. వైద్య అత్యవసర సమయంలో సీఎంఆర్ఎఫ్ ప్రాణరక్షకంగా నిలుస్తోంది. సొంత ఇల్లు లేని వారి ఇల్లు లేని నిరుపేదలకు 'ఇందిరమ్మ ఇల్లు'తో స్వంత గృహం కల నెరవేరుతోంది. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకే నిదర్శనం అని ఎమ్మెల్యే నాగరాజు గారు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలకు ప్రజల సమస్యలు కనబడవు. వారు చేసే పని ఒక్కటే అబద్ధపు ప్రచారం. ప్రజల మనసులో అనుమానాలు కలిగించడం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టతరంగా ఉన్నా, సంక్షేమ పథకాల కోసం ఒక్క రూపాయి కూడా తగ్గించలేదు. కానీ, ప్రతిపక్షాలు మాత్రం అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే పని చేసుకుంటున్నాయి. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే నా ప్రధాన లక్ష్యమన్న ఎమ్మెల్యే నాగరాజు. ఈ కార్యక్రమంలో వరంగల్ మండల ఎమ్మార్వో శ్రీకాంత్, ఆర్ఐ దినాకర్, 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జన్ను అరుణకర్, సుధాకర్ తో పాటు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలకే పరిమితమైన 42శాతం రిజర్వేషన్, బీసీలపై కుట్ర : వరిపల్లి అనిల్ కుమార్

**మహబూబాబాద్ జిల్లా (నెల్లికుదూరు) జై భీమ్ న్యూస్**



తెలంగాణలోని బీసీ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇస్తానని చెప్పి, ఒక స్థానిక సంస్థలకు పరిమితం చేయడమంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలకు రాజకీయాల్లో, చట్ట సభల్లో, అలాగే విద్యా, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్ ఇస్తానని కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. "గ్రామ పంచాయతీలు, మండలాలు, జడ్పీ లాంటి స్థానిక సంస్థల్లో ఇప్పటికే 50% వరకు బీసీ అభ్యర్థులు గెలుస్తున్నారు. ఇప్పుడు 42% పరిమితి పెట్టడం వలన బీసీల రాజకీయ అవకాశాలు తగ్గిపోతాయి. ఇది నిజమైన రిజర్వేషన్ పెంపు కాకుండా, బీసీల రాజకీయాన్ని తగ్గించే కుట్ర" అని అనిల్ కుమార్ అన్నారు. అలాగే, బీసీలకు నిజంగా న్యాయం చేయాలంటే కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం విద్యలో, ఉద్యోగాలలో, శాసన సభ, శాసన మండలి స్థానాల్లో 42% రిజర్వేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలా చేయకపోతే, బీసీ వర్గాలను మోసం చేసినట్లు చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుంది అని బీసీ ప్రజలు కేవలం పంచాయతీ స్థాయి పదవుల కోసం కాదు, విద్య, ఉద్యోగాలు, శాసనసభలో సరైన ప్రాతినిధ్యం కోరుతున్నారని అనిల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతి సర్వేలో బౌద్ధమతాన్ని చేర్చడానికి అవగాహన ప్రచారం




**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రంలో జాతి సర్వే నిర్వహిస్తున్న తరుణంలో దళిత సంఘర్ష్ సమితి (పరివర్తన వాద) సంఘం నాయకులు, కార్యకర్తలు సామాజిక మరియు జాతి సర్వే సందర్భంగా బౌద్ధమతాన్ని మత పట్టికలో చేర్చడానికి షిగేహల్లిలో బౌద్ధ నమోదు ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ బుద్ధుని నినాదంతో నిర్వహించిన ఈ ప్రచారాన్ని బెంగళూరు పూర్వ తాలూక కమిటీ నిర్వహించింది మరియు ప్రతి ఒక్కరూ జాతి సర్వేలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తరువాత రాష్ట్ర ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ ఎం.ఆర్. వెంకటేష్ మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహిస్తున్న జాతి సర్వే శాస్త్రీయమైనదని, కుల సర్వేలో బౌద్ధమతాన్ని ధర్మం కాలమ్‌లో చేర్చడానికి మేము పూర్వ తాలూక్లో ఒక ప్రచారాన్ని నిర్వహించామని అన్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆకాంక్షలను ధర్మం కాలమ్‌లో బౌద్ధమతాన్ని రాయడం ద్వారా మరియు వారి కులాలను ఉప కులంలో రాయడం ద్వారా నిలబెట్టాలి. దేశంలోని 39 వేర్వేరు దేశాలు మన దేశంలోనీ బౌద్ధమతాన్ని అనుకరిస్తున్నాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధమత వ్యాప్తికి కూడా కృషి చేద్దాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మహేంద్రకుమార్, తూర్పు తాలూకా కన్వీనర్ నాగరాజ్, నల్లూరహల్లి శివన్న, లీగల్ అడ్వైజర్ విజయన్, ముక్కమాడ రామకృష్ణ, బి.ఆర్. వెంకటేష్, దిన్నూరు మునివెంకటమ్మ, పొల్లప్ప, మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

## కే.యూలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ఆదర్శప్రాయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ భాపూజి" ఆచార్య రాజేందర్ కట్ల. కాకతీయ యూనివర్సిటీ బి.సి. సెల్ ఆధ్వర్యంలో "ఆచార్య కొండా లక్ష్మణ్ భాపూజి 110వ జయంతి" సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ అధ్యక్షత వహించారు, ఆడిటోరియం ప్రాంగణంలోని బి.సెల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, కొండా లక్ష్మణ్ భాపూజి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయనకు ఘన నివాళులు అర్పించిన ఆచార్య రాజేందర్ కట్ల మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ భాపూజి ఒక ఆదర్శప్రాయుడు. స్వాతంత్ర్య సమరంలోనే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం నిజాం ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో, మొదటి తరం తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన జీవితం ప్రజా సేవకు అంకితం అయ్యింది. ప్రత్యేక తెలంగాణా కోసం కూడా ఆయన గళం విప్పారు. నేటి తరానికి ఆయన జీవితం గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, సీ.డీ.సీ డీన్ ఆచార్య పి. వరలక్ష్మి, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి, మాజీ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ జె. శ్రీనివాస్, తాటి దామోదర్ తదితర బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## వరంగల్ కమిషనరేట్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**జై భీమ్ న్యూస్ వరంగల్**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవన ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా బాపూజీ స్ఫూర్తిదాయాకమైన పాత్ర పోషించారని సీ.పీ తెలిపారు. కొండా బాపూజీ నివాళులు అర్పించిన వారిలో క్రైమ్స్ డీ.సీ.పీ గుణశేఖర్, అడిషనల్ డీ.సీ.పీ లు రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి అవకాశాలు పెంపు - ఎంపీ కడియం కావ్య

**వరంగల్ జై భీమ్ న్యూస్**



ములుగు క్రాస్ రోడ్ ప్రభుత్వ ఐటీఐలో ఏర్పాటు చేసిన ఆధునిక సాంకేతిక కేంద్రాన్ని (ఏటీసీ) వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐటీఐలను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఆధునికీకరిస్తోందని, విద్యార్థుల ఉపాధి కోసం అవసరమైన కోర్సులను అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలంటే స్కిల్ డెవలప్‌మెంట్ ముఖ్యమని అన్నారు. మన దేశంలో మ్యాన్ పవర్ అధికంగా ఉండగా, ఇతర దేశాల్లో కొరత ఉందని, నైపుణ్యాలు కలిగిన వారికి విదేశాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ సెంటర్లు ప్రారంభించామని వివరించారు. 1959లో నిర్మించబడిన ప్రభుత్వ ఐటీఐ భవనం శిథిలావస్థకు చేరుకుందనిలిలి, త్వరలోనే కొత్త ఐటీఐ భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కళాశాల అవసరాలు, సౌకర్యాల కోసం ప్రతిపాదనలు అందిస్తే వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.



## పార్లపల్లి రాజుకు డాక్టరేట్ పట్టా

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ పరిశోధకుడు పార్లపల్లి రాజు కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ పార్లపల్లి రాజు "అబూండన్స్ అండ్ డైవర్సిటీ అఫ్ సాయిల్ అర్థరోపోడ్ ఇన్ టర్మరిక్ ఫీల్డ్స్ ఇన్ సెమీ అరిడ్ ట్రోపికల్ రీజిన్స్ అఫ్ కరీంనగర డిస్ట్రిక్ట్ " అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య వై.వెంకయ్య పర్యవేక్షణలో పూర్తీ చేసారు, డాక్టర్ పార్లపల్లి రాజు ప్రస్తుతం జగిత్యాల లోని ఎస్.కే.ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో జంతు శాస్త్ర విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ పార్లపల్లి రాజు ను అభినందించారు.

## ఎం. ప్రణీతకు డాక్టరేట్ పట్టా

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**



కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ పరిశోధకురాలు ఎం. ప్రణిత కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ ఎం.ప్రణిత "పేస్టీసైడ్ ఎఫెక్ట్స్ ఆన్ ఎర్థవర్మ్స్ ఇన్ సెమీ అరిడ్ ట్రోపికల్ రీజిన్స్ అఫ్ మెదక్ డిస్ట్రిక్ట్" అనే అంశం పై విభాగ ఆచార్యులు ఆచార్య జి.షమితా పర్యవేక్షణలో పూర్తీ చేసారు, డాక్టర్ ఎం. ప్రణిత ప్రస్తుతం హైదరాబాద్ లోని హుస్సేనియం ఆలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో జంతు శాస్త్ర విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్. ఎం.ప్రణిత ను అభినందించారు.

## రాజ్ కుమార్ కుటుంబానికి అండగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు

**డాక్టర్ అప్పయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ స్వర్గీయ పసుపునుటి రాజకుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. వైద్యారోగ్య శాఖ ఉద్యోగులు, అధికారులు, మిత్రులు, దాతలు అందించిన రూ 75,000 విరాళాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య చేతుల మీదుగా కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, "రాజకుమార్ కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం. ఇలాంటి సమయంలో అధికారులు, ఉద్యోగులు ఇచ్చే సహకారం కుటుంబానికి ధైర్యం ఇస్తుంది" అని అన్నారు. అలాగే విరాళాలు అందించిన అధికారులకూ, ఉద్యోగులకూ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ అబ్బాస్, సూపర్వైజర్లు రమేష్, గోవర్ధన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్, వెంకటస్వామి, రంజిత్, ఎస్.శ్రీనివాస్, రాజేష్, చలపతి, నాగయ్య, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకంలివరంగల్ ఎంపీ కడియం కావ్య





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కుల సంఘం నాయకులు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం, అందించిన సేవలు చరిత్రలో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ప్రముఖ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. స్వాతంత్ర్య, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొన్న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. దేశానికి బాపూజీ మహాత్మా గాంధీ అని, తెలంగాణ కు బాపూజీ కొండా లక్ష్మణ్ అని పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాల తరువాత బీసీ కులగణనకు రాష్ట్రంలో నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ బీసీలకు 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదించిందన్నారు. బీ.సీలకు ప్రభుత్వం ఎలాంటి ఉందని, ప్రభుత్వానికి అండగా బీ.సీలు అండగా నిలవాలని పేర్కొన్నారు. బీసి భవన్, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు కు ప్రతిపాదనలిస్తే ఎమ్మెల్యే తో కలిసి వాటి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బీ.సి భవన్ ఏర్పాటు కు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వాటి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఇతర శాఖల అధికారులతో పాటు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చంద మల్లయ్య, నాయకులు గడ్డం కేశవమూర్తి, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాల సత్వర సెటిల్మెంట్


### బ్యాంకులకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్బీఐ

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

మరణించిన ఖాతాదారుల బ్యాంక్ ఖాతాలు, లాకర్లు, వాటిలోని వస్తువులను వారి నామినీలకు అప్పగించే సెటిల్మెంట్ ప్రక్రియను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) సులభతరం చేసింది. దీనికి సంబంధించి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31లోగా వీలైనంత త్వరగా ఈ మార్గదర్శకాలు అమలు చేయాలని కోరింది. చనిపోయిన వ్యక్తి బ్యాంక్ ఖాతాలోని మొత్తాన్ని నామినీకి, జాయింట్ ఖాతా అయితే సర్వైవర్కు చెల్లించాలి. ఒకవేళ ఖాతాదారు ఎవరినీ నామినీగా పేర్కొనక పోయినా, డిపాజిట్ మొత్తం నిర్ణీత మొత్తానికి లోబడి ఉంటే, బ్యాంకులు ఆ మొత్తాన్ని సులభతర పద్ధతిలో సెటిల్ చేయాలి. సహకార బ్యాంకులైతే రూ.5 లక్షల లోపు, ఇతర బ్యాంకులైతే రూ.15 లక్షలను గరిష్ఠ పరి మితిగా పెట్టుకోవాలి. బ్యాంకుల బోర్డులు అనుమతిస్తే ఇంతకు మించిన మొత్తాన్ని కూడా అనుమతించవచ్చు. అయితే ఇందుకు వారసత్వం సర్టిఫికెట్లు లేదా చట్టబద్ధ వారసుడనే సర్టిఫికెట్లు తీసుకోవాలి. చనిపోయిన ఖాతాదారుల నామినీలు, వారసుల నుంచి క్లెయిమ్ అందిన 15 రోజుల్లోగా సెటిల్మెంట్ పూర్తి.

## ఏసీబీకి చిక్కిన ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ దుర్గ ప్రసాద్

**మంచిర్యాల జై భీమ్ న్యూస్**



రాష్ట్రంలో అవినీతి మరింతగా విస్తరిస్తోందని మరోసారి తేలింది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంటుగా పనిచేస్తున్న దుర్గ ప్రసాద్, ఓ రైతు వద్ద నుంచి రూ.10,000 లంచం తీసుకుంటూ శనివారం సాయంత్రం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ప్రతిరోజూ రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట అవినీతి అధికారులపై ఏసీబీ దాడులు జరుగుతున్నప్పటికీ, లంచం తీసుకోవడంపై కొంతమంది అధికారులు తగ్గని ధోరణి ప్రదర్శిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఇదే రోజు ఉదయం మేడ్చల్ టౌన్ ప్లానింగ్ అధికారి రామకృష్ణారెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు కొనసాగుతుండగా, సాయంత్రం కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడడం రాష్ట్రంలో అవినీతి స్థాయిని స్పష్టంగా చూపిస్తోందని భావిస్తున్నారు. ప్రజలు ఎన్ని దాడులు చేసినా అవినీతి తగ్గకపోవడం దురదృష్టకరం అని వ్యాఖ్యానిస్తున్నారు.

## స్థానిక ఎన్నికలపై ఇసి కసరత్తు

### వివిధ అధికారులతో కమిషనర్ భేటీ

హైదరాబాద్,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా త్వరలో మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహాల కోసం ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ భేటీ- అయ్యారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎ-కై-÷-సజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

## రెవెన్యూ కాలనీలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం







**హన్మకొండ జై భీమ్ న్యూస్**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, జూలై వాడ బస్తీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి రెవెన్యూ కాలనీ రామాలయంలో విజయ దశమి ఉత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ విశ్రాంత అధికారి తక్కల్లపల్లి సోమేశ్వరరావు, ప్రధాన వక్తగా హిందూ జాగరణ మంచ్ అఖిల భారత సహ సంఘటన మంత్రి దేవేందర్ పాల్గొన్నారు. ప్రధాన వక్త దేవేందర్ జీ మాట్లాడుతూ సంఘటిత శక్తికి ప్రతీక విజయదశమి అన్నారు. ధర్మ మార్గంలో నడుస్తున్న వారిని స%శీ% హరిస్తున్న రాక్షస శక్తిని అంతమొందించిన రోజే విజయ దశమి అన్నారు.ఆత్మవిస్మృతి చెందిన హిందూ సమాజాన్ని, అసంఘటితమైన హిందూ సమాజాన్ని సంఘటితం చేయడానికి 1925 విజయదశమి రోజున నాగపూర్ లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ ను స్థాపించారన్నారు.ఈరోజు ప్రపంచంలోనే సంఘం ఒక వటవృక్షంలా ఎదిగి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదన్నారు. శాఖ అనే కార్య పద్ధతి ద్వారా ఆర్.ఎస్.ఎస్ గ్రామ, గ్రామాన, పట్టణాలలో, నగరాలలో, గిరిజన ప్రాంతాలలో వ్యాపించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ వరంగల్ విభాగ్ సహ సంఘచాలక్ పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భవాని నగర్ సంఘ్ చాలక్ డాక్టర్ కొదాటి సుధాకర్ రావు, స్వయంసేవకులు, మహిళలు పాల్గొన్నారు.

## జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది.జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భువనేశ్వరీమాతగా భక్తులకు దర్శనం



**వరంగల్ జై భీమ్ న్యూస్**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న దేవీశరన్నవరాత్రులు ఆరవ రోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం అనంతరం అమ్మవారిని ఈసారి ప్రత్యేకంగా భువనేశ్వరీమాత ఆలంకారంలో భక్తులకు దర్శనం కలిగించారు. శాస్త్రోక్తంగా శబ్దన్య తిథి కారణంగా ఈసారి నవరాత్రులు 10 రోజులు కొనసాగుతుండటంతో, సాధారణంగా ఆరవ రోజున జరిగే భవానీమాత ఆలంకారానికి బదులుగా భువనేశ్వరీ స్వరూపంలో పూజలు నిర్వహించారు. ప్రధానార్చకులు భద్రకాళి శేషు మాట్లాడుతూ... భువనేశ్వరీమాతను ఆరాధించడం వలన సకల భూసంబంధ ఆస్తులు, వ్యవసాయం, గృహాలు కలుగుతాయని, భక్తుల భూసంబంధ చికాకులు తొలగిపోతాయని వివరించారు. ఈ సందర్భంగా గంధోత్సవం నిర్వహించగా, సాయంత్రం సాలభంజిక సేవ భక్తులను ఆకట్టుకుంది. శనివారం రోజు ఉభయదాతలుగా దొంతుల ప్రభాకర్ రెడ్డి-అనిత దంపతులు, నామిరెడ్డి విక్రమ్ రెడ్డి-చైతన్య దంపతులు, కసిరెడ్డి సోమిరెడ్డి-కళావతి దంపతులు, మహేశ్వర్ రెడ్డి-గీతా దంపతులు వ్యవహరించారు. సాయంకాలం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించగా, భద్రకాళీ సేవాసమితి నిర్వహించిన అన్నదానం భక్తుల ప్రశంసలు అందుకుంది. శనివారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణ ఉపముఖ్యమంతి సతీమణి నందిని భట్టి విక్రమార్క ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ధర్మకర్త జారతి వెంకటేశ్వర్లు, ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు శేషు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమెకు అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు బహూకరించారు.

# వృద్ధురాలి మెడలో గొలుసు లాక్కెళ్లిన దొంగ

హనుమకొండలో ఘటన





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా ఎక్సైజ్ కాలనీ పరిధిలో దొంగతనం జరిగిన ఘటన కలకలం రేపింది. శనివారం ఉదయం 8 గంటల సమయంలో యినిమిండ్ల సరస్వతి (63) తన ఇంట్లో పనులు చేసుకుంటూ ఉండగా ఒక తెలియని వ్యక్తి గిఫ్ట్ తీసుకొచ్చినట్లు చెప్పి ఇంట్లోకి ప్రవేశించాడు. మా కాలనీలో కొమురయ్య పుట్టినరోజు సందర్భంగా గిఫ్టులు ఇస్తున్నాం అంటూ ఆమె కుమారుడు రంజిత్ (ఎక్సైజ్ కాలనీలో కిరాణా షాప్ నడుపుతున్నాడు) కోసం ఒక స్టీల్ టిఫిన్ డబ్బా అందజేశాడు. తర్వాత నీళ్లు అడిగి తాగిన అనంతరం బయటకు వెళ్లిపోయినట్టు కనిపించిన ఆ వ్యక్తి కొద్దిసేపటికి వెనుక ద్వారం గుండా తిరిగి వచ్చి, మెస్ డోర్‌ను తోసి లోపలికి చొరబడ్డాడు. అలా కోతి వచ్చినట్లు అనుకున్న వృద్ధురాలు అప్రమత్తం కానివ్వకుండా, ఆమె మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని దొంగ బండిపై పారిపోయాడు. దొంగ తెల్లని టీ షర్ట్, నలుపు రంగు షార్ట్ ధరించి, తలకు హెల్మెట్ పెట్టుకున్నాడు. సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## పంచ పరివర్తన ద్వారానే దేశ హితం - దేవేందర్





**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

సమాజంలో అన్ని వర్గాలవారూ కలసికట్టుగా జీవించాలనే లక్ష్యంతోనే పంచ పరివర్తన కార్యక్రమానికి ఆర్.ఎస్.ఎస్. శ్రీకారం చుట్టిందని హిందూ జాగరణ మంచ్ అఖిల భారతీయ సంఘటన మంత్రి దేవేందర్ అన్నారు. ఆర్.ఎస్.ఎస్. శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని హసన్పర్తిలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. దేవేందర్ మాట్లాడుతూ సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ ఆచరణ, పౌర నియమాలు అనే ఐదు అంశాలను ప్రతి పౌరుడు తెలుసుకొని ఆచరిస్తే సమాజంలో సమూలమైన మార్పు వస్తుందని పేర్కొన్నారు. అధర్మంపై ధర్మం సాధించిన విజయమే విజయదశమి అని ఆయన అన్నారు. ముఖ్య అతిథిగా మాట్లాడిన పాపిశెట్టి సాంబయ్య ఆర్.ఎస్.ఎస్. 100 సంవత్సరాల తపస్సు కారణంగానే నేడు దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్. వరంగల్ విభాగ్ అధ్యక్షులు ప్రొఫెసర్ చిలకమారి సంజీవ, హసన్పర్తి నగర సంఘచాలక్ బండ కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టూరిజం అవార్డు అందుకున్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం శనివారం శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్‌ను నిర్వహించింది. పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేసిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు బుద్ధుని జన్మస్థలం, జ్ఞానోదయం, నిర్యాణం చెందిన ప్రదేశాలను అనుసంధానిస్తూ "బుద్ధ సర్క్యూట్" పర్యాటక మార్గాలను అభివృద్ధి చేస్తున్నందుకు గుర్తింపుగా, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలంగాణ టూరిజం డిపార్ట్మెంట్ అవార్డును అందుకున్నారు. ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శ్రీలంకన్ ఎయిర్ లైన్స్ (నాగార్జున ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్) డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ బౌద్ధ పర్యాటకాన్ని ప్రోత్సహించడంలో విశేష కృషి చేస్తున్నారని అధికారులు పేర్కొన్నారు.

## గరుడ సేవకు శ్రీవిల్లి పుత్తూరు మాలలు

మాడవీధులగుండా ఊరేగింపుగా చేరిక

**తిరుమల,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు శనివారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.ఆండాళ్ మాల - మాల అని కూడా పిలువబడే రెండు శిఖామణి దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు. శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్ప-కైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ మారియప్పన్, ఈవో చక్కరై అమ్మాళ్ శ్రీవారి ఆలయ డిప్యూటీ- ఈవో లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రమేష్ రంగరాజన్, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ శిక్షణ

ప్రిన్సిపాల్ భయ్యా సునీత



**హన్మకొండ జిల్లా (వంచనగిరి) జై భీమ్ న్యూస్**

గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలోని మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్యలో భాగంగా 10 రోజులపాటు ఇంటర్న్‌షిప్ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ భయ్యా సునీత తెలిపారు. దసరా సెలవులను పురస్కరించుకొని బ్యూటీ పార్లర్‌లో ఇంటర్న్‌షిప్ నిర్వహించారని ఆమె పేర్కొన్నారు. చదువుతో పాటు సెలవు దినాల్లో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులలో వృత్తి విద్యపై అవగాహన పెరగడంతో పాటు నైపుణ్యం అభివృద్ధి చెందే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని, కోర్సు అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ మాదాసి శ్రీదేవితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనకు బాటలు వేసిన కొండాలక్ష్మణ్

జయంతి వేడుకల్లో మంత్రి తుమ్మల

**హైదరాబాద్,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ):**

తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిన పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. శనివారం రవీంద్రభారతిలో జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని త్యజించిన మహోనీయుడని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక గొప్ప నాయకుడని, ఆయన తన జీవితాన్ని ప్రజల సేవకే అంకితం చేశారన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి అని మంత్రి పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి పాలనసాగిస్తున్నారని, కొండా లక్ష్మణ్ గురించి భవిష్యత్తు తరాలకు తెలిసేలా హార్టికల్చర్ యూనివర్సిటీ-కి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామని మంత్రి తుమ్మల తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా చేనేత కార్మికుల రుణమాఫీ చేశామని చేనేత రంగాన్ని ప్రోత్సహించటానికి సీఎం రేవంత్ రెడ్డి చొరవతో బతుకమ్మ చీరల వర్క్ ఆర్డర్ తో చేనేత కార్మికులు నిలదొక్కుకునేలా ప్రజా ప్రభుత్వం చేనేత రంగానికి అండగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

## వాగు దాటేందుకు యత్నం

కొట్టుకుపోయిన బైకు..ఒడ్డున పడ్డ వ్యక్తి

**వరంగల్,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ):**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షాల వల్ల మహాముత్తారం మండలం ములుగుపల్లి-అంశపూర్ గ్రామాల మధ్య వాగు ఉధృతి పెరిగింది. ద్విచక్ర వాహనంపై ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించిన రాజు అనే వ్యక్తి బైక్‌తో పాటు- కొట్టు-కుపోయాడు. ఈత రావడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వరదల నేపథ్యంలో ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇదిలావుంటే తెలంగాణ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో రానున్న రెండు, మూడు గంటల్లో 40కి.మీ కంటే తక్కువ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు ఆదిలాబాద్, హనుమకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, కామారెడ్డి, కుమురంభీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## సర్పంచ్, ఎంపీటీసీ, వార్డులకు రిజర్వేషన్లు ఖరారు



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా పరిధిలోని గ్రామపంచాయతీల వారిగా సర్పంచ్, ఎంపీటీసీ, వార్డులకు రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు ఖరారు చేశారు. జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 12 మండలాలకు సంబంధించి 210 సర్పంచ్, 129 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి రిజర్వేషన్లు ప్రకటించి, ఇందులో మహిళా రిజర్వేషన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఆయా మండలాల ఎంపీడీవోల సమక్షంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ ఖరారు చేశారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 1986 వార్డు స్థానాల రిజర్వేషన్లను ఎంపీడీవోలు తీశారు.

## బతుకమ్మ ఉత్సవంతో ప్రకృతి ఆరాధన

బుద్ధభవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ముఖ్య అతిథిగా హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**




బుద్ధభవన్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో బుద్ధభవన్‌లో ఉన్న కార్యాలయన్నిటిలో ఉన్న మహిళా ఉద్యోగినిలు బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని ఆడి పాడారు. - తల్లితనం - ఆరోగ్యం%-%అనే అంశంపై ఈ ఉత్సవాలను నిర్వహించారు. ప్రకృతిని పరిరక్షించే పనిని హైడ్రా చేపట్టింది.ఆ ప్రకృతిలో అమ్మాయిలకు రక్షణగా మహిళా కమిషన్ పని చేస్తోంది. ఇలా ఇరు శాఖలు లక్ష్యాలు చాలా దగ్గరగా ఉన్నాయని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ అన్నారు. తల్లితనంలో ఉన్న మాధుర్యం వర్ణించలేమన్నారు. తల్లి - బిడ్డ ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. పెళ్లి కళ కంటే తల్లి కళ చాలా వైభవంగా ఉంటుందని ఈ కార్యక్రమ నిర్వాహకులు, మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. ప్రకృతి పరిరక్షకులుగా మహిళలది ప్రధాన పాత్ర అని.. ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే.. తల్లిఆరోగ్యంగా ఉండాల్సినవసరం ఉందన్నారు. ప్రసంగాల అనంతరం బుద్ధభవన్‌లో మహిళలు బతుకమ్మ ఆడారు. మిఠాయిలు పంచుకుని సందడి చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# పువ్వులని దేవతలుగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ - కలెక్టర్ స్నేహ శబరీష్





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శనివారం సాయంత్రం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకొని బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అత్యంత వేడుకగా మహిళల ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా మహిళలను శక్తి రూపంగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని, పువ్వులని దేవుళ్ళుగా పూజించే పండుగ ప్రపంచంలో ఒక బతుకమ్మ పండుగ మాత్రమే అని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషాన్ని ఇస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగులందరికీ వారి కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ సంఘాల జే.ఏ.సీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని పేర్కొంటూ ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ వేడుకలతో పాటు అన్ని పండుగలను ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఘనంగా నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులకు ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొంటూ, జిల్లాలోని ఉద్యోగులందరం జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే పండుగ బతుకమ్మ అని పేర్కొంటూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలను జరపడం ఆనవాయితీగా వస్తున్నదని బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగినులకు వారి కుటుంబ సభ్యులకు జిల్లా అధికారులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తీరొక్కపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్, జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు బైరీ సోమయ్య,డాక్టర్ ప్రవీణ్,పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్,శ్యామ్ సుందర్,మాధవ రెడ్డి, వాసం శ్రీనివాస్,రాజ్యలక్ష్మి,బోనాల మాధవి,మల్లారం అరుణ,పావని,జ్యోత్స్న,రజిత,సరస్వతి,శ్రీలత, రాజమణి, యమున,ఇందిరా ప్రియ దర్శిని,విజయ లక్ష్మీ, కత్తి రమేష్,రాము నాయక్, లక్ష్మి ప్రసాద్,రాజీవ్, అనూప్ ,ప్రణయ్,పృథ్వీ, నిఖిల్ , అనిల్ రెడ్డి,రాజమణి,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

**ఎన్నో పర్యాకట కేంద్రాలు ఉన్నాయి**
**శాంతిభద్రతల విషయంలోనూ ముందున్నం**
**ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్**
**టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ-పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ -టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు . హైదరాబాద్ లో రక్షణ శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. హైదరాబాద్ లో 15 వేలకోట్ల పెట్టు-బడులు అభినందనీయమని.. టూరిజం మినిస్టర్ జూపల్లిని అభినందిస్తున్నానని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారత రాష్ట్రసమితి టూరిజంపై దృష్టి సారించకుండా, ఈ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచపటం మీదకు తీసుకెళ్లకుండా, పర్యాటకులను ఆకర్షించకుండా గాలికి వదిలేసిందని భట్టి విక్రమార్క విమర్శించారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శక్తివంతమైన వ్యవస్థగా బిఎస్ఎన్ఎల్

**మోడీ దూరదృష్టితో అనేక సంస్కరణలు**
**ఆవిష్కరణలకు ఇది అనుకూల సమయం**
**టెక్నాలజీ ప్రమోషన్‌లో తాను ముందుంటా**
**బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో బాబు**

**విజయవాడ,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి గ్రీన్ హైడ్రోజన్ తీసుకొస్తే... హైడ్రోజన్ వ్యాలీని అమరావతికి తీసుకొస్తున్నామని తెలిపారు. టెక్నాలజీని ప్రమోట్ చేయడంలో తాను ముందు వరుసలో ఉంటానని వెల్లడించారు. కార్పొరేట్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్‌ల్లో 2047 కల్లా ఇండియా నెంబర్ వన్ స్థానంలో ఉంటు-ందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీది అని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. అద్భుత ఆవిష్కరణలు విరివిగా వస్తున్నాయి.. ఎవరూ ఆపలేరు. 2010లో 4జీ, 2020లో 5జీ వచ్చింది.. 2030లో 6జీ సేవలు వస్తాయి. ప్రతి పదేళ్లకు ఒకసారి నూతన ఆవిష్కరణలు తోడవుతాయి. బీఎస్ఎన్ఎల్ సేవలు మరింత విస్తృతమయ్యాయి. ప్రైవేటు కంపెనీలకు పోటీ ఇచ్చేలా మెరుగైన సేవలందించారు. దేశంలో ప్రధాని క్వాంటమ్ మిషన్ తీసుకొచ్చారు. మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి జనవరిలో వస్తుంది. సేఫ్టీ, సెక్యూరిటీ- కావాలంటే క్వాంటమ్ కంప్యూటర్ అవసరం. మోదీ నాయకత్వంలో ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తున్నాం. బీఎస్ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త ఆవిష్కరణలు రావాలని చంద్రబాబు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ కింద దేశవ్యాప్తంగా 97,500 టవర్లను ఒడిశా రాష్ట్రం జార్సుగుడా నుంచి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. దేశాన్ని నడిపించే నాయకుడు లేక ఇన్ని రోజులు అవస్థలు పడ్డామని.. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని ప్రధాని మోదీని కొనియాడారు. ఒకప్పుడు లైటింగ్ కాల్ బుక్ చేస్తే వారం రోజులకు వచ్చేదని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. బీఎస్ఎన్ఎల్ ఒక శక్తివంతమైన ఆర్గనైజేషన్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి దూరదృష్టే విజన్ అని ప్రశంసించారు. ఫోన్ అనేది మల్టీపర్పస్ అయిపోయిందని సీఎం తెలిపారు. వాట్సప్ గవర్నెన్స్‌లో 730 సర్వీసులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో స్మార్ట్ ఫోన్ వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయనేది తాను రుజువు చేస్తానని చెప్పారు. ఒక్కసారి 4జీ -టె-క్నాలజీ వచ్చిన తర్వాత ఏది అసాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రతీ పది సంవత్సరాలకు టెక్నాలజీ మారుతూనే ఉంటు-ందన్నారు. ప్రపంచానికి మనం టెక్నాలజీ అందించే రోజు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్ఎన్ఎల్ ఈ దేశానికి దశదిశ నిర్దేశిరచే పరిస్థితి వచ్చిందని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిందని వెల్లడించారు.స్పేస్ సిటీలో టెక్నాలజీస్‌ను ప్రమోట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.



# మాతృత్వంపై అవగాహన

**మహిళా కమిషన్‌ఆధ్వర్యంలో కార్యక్రమం**

**హైదరాబాద్,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

నవరాత్రి,బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద అధ్యక్షతన బుద్ధభవన్‌లో 'మాతృత్వం మరియు ఆరోగ్యం' పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ కార్యదర్శి మాట్లాడుతూ మాతృత్వం, మహిళల ఆరోగ్యం, అలాగే మహిళా కమిషన్ అందిస్తున్న సేవల గురించి వివరించారు. మహిళా కమిషన్ ఛైర్పర్సన్ ,నేరెళ్ళ శారద మేడమ్ గారు బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతను, మహిళల ఆరోగ్యం పట్ల తీస్కోవాల్సిన జాగ్రత్తలు మహిళలకు తెలియజేశారు. హైడ్రా కమిషనర్, రంగనాథ్ మాతృత్వంలో ఆహారపు అలవాట్లు-, సమతుల ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు బతుకమ్మ పండగ ప్రకృతికి దగర చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు , అంగన్వాడీ టీ-చర్స్, బుద్ధ భవన్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు అందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నరూ. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద, హైడ్రా కమిషనర్ రంగనాథ్ , హైడ్రా ఎస్పీ అడ్మిన్ , కమిషన్ సెక్రటరీ గారు పద్మజ రమణ మరియు అంగన్వాడీ టీ-చర్స్,వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎంజిబిఎస్ నుంచి బస్సుల నిలిపివేత

**ఉప్పల్, జెబిఎస్, ఆరాంఘర నుంచి సర్వీసులు**
**ఎక్స్ వేదికగా ఎండి సజ్జన్నార్ వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

మూసీ నదికి భారీ వరద కారణంగా ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరింది. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా ప్రయాణికులకు సూచనలిచ్చారు. ప్రయాణికులు ఎంజీబీస్‌కు రావొద్దని పేర్కొన్నారు. ఎంబీజీఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోంది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హనుమకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్తున్నాయి. సూర్యాపేట, నల్గొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్ నుంచి నడుస్తున్నాయి. మహబూబ్‌నగర్, కర్నూలు, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయని అన్నారు. పొరపాటు-న ఎంజీబీఎస్‌కు ఎవరైనా ప్రయాణికులు వచ్చినా వారిని తరలించేందుకు అవసరమైనన్నీ లోకల్ బస్సులు అందుబాటులో ఉంచాం. వారిని ఆయా బోర్డింగ్ ప్రాంతాలకు లోకల్ బస్సుల్లో తరలించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టేవరకు ఎంజీబీఎస్‌కు ఎవరూ రావొద్దని విజ్ఞప్తి అని తెలిపారు. చాదర్‌ఘాట్, చంచల్‌గూడ, జియాగూడ, నార్సింగి, బండ్లగూడ జాగీరు వద్ద మూసీ ఉధృతి కొనసాగుతోంది. భారీ వర్షాలతో నగరంలో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. జంట జలాశయాల నుంచి మూసీకి నీటిని వదలడంతో నది పొడవునా భయాందోళనలు నెలకొన్నాయి. వరద నీటితో ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ బ్రిడ్జీలపై వరద ఉధృతంగా ప్రవహించింది. ముసారాంబాగ్ నూతన పైవంతెన నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది. స్లాబు వేయడం కోసం ఏర్పాటు- చేసిన ఇనుమ దిమ్మెలు, వాటి కింద వేసిన పునాదులను వరద ప్రవాహం ఊడ్చేసింది. నదికి ఇరువైపులా పలు కాలనీలు నీట మునిగాయి. అధికారులు వందలాది మందిని సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం అందించారు. మూసానగర్, శంకర్‌నగర్ బస్తీల్లోని పలు కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేయకపోవడంతో పోలీసులు బలవంతంగా వారిని బయటకు తీసుకెళ్లారు. ఈ రెండు వంతెనలపై వాహనాల రాకపోకలు పోలీసులు నిలిపేశారు. మూసారాంబాగ్ నుంచి అంబర్‌పేట వైపు వచ్చే అన్ని వాహనాలను భారత్ పెట్రోల్ పంప్ వద్ద నుంచి గోల్నాక కొత్త వంతెన వైపు మళ్లించారు. ట్రాఫిక్ హెల్ప్ లైన్ 90102 03626కి కాల్ చేయాలని హైదరాబాద్ సిటీ- సంయుక్త పోలీసు కమిషనర్(ట్రాఫిక్) జోయల్ డెవిస్ శుక్రవారం రాత్రి తెలిపారు. రాజధానిలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు వరుణుడు తెరపినివ్వలేదు. ఎడతెగని వానతో నగరమంతా బురదమయమైంది. రహదారులపై వరద ప్రవాహం అలాగే కొనసాగింది. కూడళ్లు, లోతట్టు- ప్రాంతాల్లో నీరు నిలిచింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు చాంద్రాయణగుట్టలో 6.1సెం.మీ గరిష్ఠ వర్షపాతం నమోదైంది.

# చలో హైదరాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యవేదిక

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహాసేన మరియు తెలంగాణ ప్రజా సేన ఆధ్వర్యంలో నవంబర్ 8వ తారీఖున హైదరాబాద్‌లో భారీ స్థాయిలో ఐక్యవేదిక సభ జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని బడుగు బలహీన వర్గాల నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, మేధావులు ఏకం కాబోతున్నారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వాటా ఎంత అనే ప్రశ్నకు సమాధానం కోసం, రాజ్యాధికారం, ఆత్మగౌరవం, బహుజన హక్కుల కోసం ఈ వేదిక మొదటిసారిగా ఒక గొప్ప యత్నంగా ముందుకు వస్తోంది. నాయకులు బొమ్మకంటి రమేష్ వర్మ (తెలంగాణ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు) మరియు కొంగర అనిల్ కుమార్ జాతీయ అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది) పిలుపునిచ్చారు "జాతి కోసం యుద్ధం, అణగారిన వర్గాల కోసం పోరాటం, బహుజన రాజ్యాధికార సాధన కోసం నవంబర్ 8న జరగబోయే ఈ మహాసభకు తప్పనిసరిగా హాజరు కావాలి.అందర్నీ ఒక్క తాటి మీదికి తీసుకురావడమే దీని ప్రధాన లక్ష్యం."

# మండలిలో కాఫీ రగడ

**నాసిరకం కాఫీ ఇస్తున్నారన్న ఛైర్మన్**
**సభలో గొడవకు దిగిన వైకాపా సభ్యులు**

**అమరావతి,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ):**

ఏపీ శాసనమండలి సమావేశాల్లో కాఫీ విషయంలో రగడ చోటు చేసుకుంది. మండలిలో ఇచ్చే కాఫీకి, అసెంబ్లీలో ఇచ్చే కాఫీకి తేడా ఉంటోందని మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. శాసనసభలో, మండలిలో ఒకే రకమైన కాఫీ, భోజనాలు లేవంటూ వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. దీనిపై శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఎక్కడా లేదని వివరణ ఇచ్చారు. ఎక్కడైనా చిన్న పొరపాట్లు జరిగితే పునరావృతం కాకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అయినప్పటికీ వైసీపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. ఈ విషయంపై సభలో చర్చ జరపాలంటూ వైసీపీ ఎమ్మెల్సీలు పట్టుబడుతూ సభను స్తంభింపచేశారు. సభలో తీవ్రమైన గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు. ఇదిలా ఉండగా... శనివారం ఉదయం శాసన మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. సభ మొదలవగా ఛైర్మన్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. అయితే వైసీపీ సభ్యుల ఆందోళనతో ప్రశ్నోత్తరాలకు అంతరాయం ఏర్పడింది. ఛైర్మన్‌కు గౌరవం ఇవ్వాలంటూ వైసీపీ ఆందోళనకు దిగింది. ఛైర్మన్‌కు అవమానం అంటూ వైసీపీ సభ్యులు నల్ల కండువాలతో సభకు వచ్చారు . ఈ విషయంలో కల్పించుకున్న మంత్రి పయ్యావుల.. బ్రేక్ సమయంలో ఛైర్మన్ చాంబర్‌లో చర్చిద్దామని అన్నారు. అయితే ముందు చర్చలు జరిపిన తర్వాతే సభ జరుపుదామని విపక్షనేత బొత్స సత్యనారాయణ పట్టుబట్టారు. ఈ క్రమంలో కాసేపు సభలో రగడ చోటు చేసుకుంది.

# అమరావతికి బాబు బ్రాండ్

**విజయవాడ ఉత్సవల్‌లో పాల్గొన్న బాలయ్య**

**విజయవాడ,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

అమరావతికి బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నటుడు, తెలుగుదేశం పార్టీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఏపీ దేశ పటంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని నొక్కిచెప్పారు. ఏపీలో ఆర్థిక సమస్యలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. శనివారం విజయవాడ ఉత్సవ్-2025 లో భాగంగా గొల్లపూడిలో ఎగ్జిబిషన్‌ను బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగించారు. విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆశీస్సులు, కటాక్షం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. 46 రోజులపాటు- ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. 11 రోజుల పాటు- కనక దుర్గమ్మను వివిధ రూపాల్లో అలంకరిస్తారని వివరించారు. కళకు చావు లేదని.. కళలను నేటి తరానికి చాటి చెప్పాలని ఉద్ఘాటించారు. కూచిపూడి, తోలు బొమ్మలు కృష్ణా జిల్లాలో ప్రాచుర్యం పొందాయని వ్యాఖ్యానించారు. సినిమాలకు రాజధాని విజయవాడ అని నొక్కిచెప్పారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతోమంది తోడ్పడ్డారని తెలిపారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. అమరావతిలో నిర్మించే హాస్పిటల్‌ను త్వరలోనే పూర్తి చేస్తామని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.

# భారీ వర్షాలతో ఉప్పొంగుతున్న కృష్ణాగోదావరులు

**అమరావతి,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మొదటి ప్రమాద హెచ్చరికలకు చేరువలో ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజీలు ఉన్నాయి. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. భద్రాచలం వద్ద 44.9 అడుగుల నీటిమట్టం ఉండగా.. ధవళేశ్వరం వద్ద ఇన్, ఔట్ ఫ్లో 9.88 లక్షల క్యూసెక్కులుగా ఉంది. వరద ప్రవాహం 11 నుంచి 12 లక్షల క్యూసెక్కుల వరకు చేరే అవకాశం కనిపిస్తోంది. అటు-, కృష్ణానది వరద పరవళ్లు తొక్కుతోంది. ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్, ఔట్ ఫ్లో 3.74లక్షల క్యూసెక్కులు ఉంది. 4.5 నుంచి 5 లక్షల క్యూసెక్కుల వరకు వరద ప్రవాహం చేరే అవకాశం ఉందని అధికారులు అంటు-న్నారు. అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101కు ప్రజలు ఫోన్ చేయాలని సూచించారు. మరోవైపు నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. లోతట్టు- ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.

# ఉమమడి మెదక్‌లో భారీ వర్షాలు

**నీట మునగిని ఏడుపాయల ఆలయం**
**మంజీరా నది ఉధృతితో వరదలు**

**మెదక్,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. సంగారెడ్డి నియోజకవర్గంలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ వానలకు రోడ్లన్నీ జలయమయ్యాయి. కొండాపూర్ మండలం సైదాపూర్ నుంచి అనంతసాగర్ వెళ్లే రహదారి వరద కారణంగా కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలియిపోయాయి. ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దగ్గర మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. గర్భగుడిని ముంచెత్తి అమ్మవారి పాదాలను తాకుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆనకట్ట నుంచి 85,396 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ఏడుపాయల రెండో, మూడో బ్రిడ్జి వద్ద ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహం ఉంది. కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి నుంచి ఏడుపాయలకు వెళ్లే మొదటి బ్రిడ్జి వద్ద పోలీసులు బారీకేడ్లు ఏర్పాటు- చేశారు. ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి నుంచి వెళ్లాలని సూచిస్తున్నారు. ఇకపోతే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పలు వాగులు ఉప్పొంగడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. లోలెవల్ వంతెనల పైనుంచి వాగుల నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. మహాదేవపూర్ మండలం చంద్రపల్లి వాగు ఉధృతి పెరగడంతో అన్నారం, నాగపల్లి, మద్దులపల్లి, పలుగుల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాటారం మండలం దామెరకుంట గుండ్రత్ పల్లి మధ్యలో అలుగు వాగు ఉప్పొంగి రాకపోకలు నిలిచాయి. మహాదేవపూర్, కాటారం, పలిమేల, మలహార్, మహా ముత్తరం మండలలో భారీ వర్షం కురుస్తుంది.

# పర్యాటకంతో ఎన్నో దేశాలు అభివృద్ధి

**మనదేశంలో ఆకర్శణీయమైన పర్యాటక కేంద్రాలు**
**ఎపిలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం**
**పర్యాటకం గేమ్ ఛేంజర్ అన్న సిఎం చంద్రబాబు**

**విజయవాడ,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

ప్రస్తుతం కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలో టూరిజం కీలకంగా మారిందని, టూరిజాన్ని నమ్ముకునే అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. టూరిజం వల్ల ఏజెన్సీలోనూ అనేక మంది ఉపాధి పొందుతున్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం.. ఇది గేమ్ ఛేంజర్. పర్యాటక ప్రాజెక్టులకు ప్రత్యేక ప్యాకేజీలు, రాయితీలు ఇస్తున్నామని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ సదస్సులో సీఎం మాట్లాడారు. మా చిన్నప్పుడు గుడికి వెళ్లడమే టూరిజం అనుకునేవాళ్లం. పర్యాటకం విషయంలో ప్రజల ఆలోచనలు మారాయి. ఆ ఇజం.. ఈ ఇజం లేదు.. ఇప్పుడు ప్రతిచోటా టూరిజం. ప్రపంచంలో ఎక్కువ మంది టూరిస్టులు భారత్ నుంచే వెళ్తున్నారు. మన దేశంలో ఉన్న పర్యాటక కేంద్రాలు ప్రపంచంలో మరెక్కడా లేవు. దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తే చాలు.. వివిధ రకాల ఆదాయం వస్తుంది. అందరితో చర్చించి మెరుగైన టూరిజం పాలసీ తీసుకొచ్చాం. పర్యాటక కేంద్రాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాలు జరిగేలా చూడాలి. పర్యాటకులు కొన్ని రోజులు ఉండేలా చూడాలి. ఇప్పుడు వెల్‌నెస్ సెంటర్లకు డిమాండ్ పెరుగుతోంది. పర్యాటక కేంద్రాలను బాగా మార్కెటింగ్ చేసుకోవాలన్నారు. కూచిపూడి, కొండపల్లి, ఏటికొప్పాకను అభివృద్ధి చేస్తాం. గండికోట, అరకులో ఉత్సవాలు నిర్వహించాం. దసరా అంటే కోల్‌కతా, మైసూరే కాదు.. విజయవాడ కూడా గుర్తుకు రావాలి. దేశంలోనే నెంబర్ వన్ సిటీ-గా విజయవాడ నగరం మారతుంది. రాయలసీమలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నాం. మనకు తిరుపతి, శ్రీశైలం, మంత్రాలయం, కాణిపాకం శ్రీకాళహస్తి ఉన్నాయని సీఎం వివరించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ హోమ్ స్టే పోర్టల్‌ను సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బోండా ఉమా తదితరులు పాల్గొన్నారు. ఏపీలో పర్యాటక రంగానికి స్వర్ణ యుగం లాంటి దశ, దిశను సీఎం చంద్రబాబు కల్పిస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. 15 నెలల కాలంలో పర్యాటక రంగానికి పూర్వ వైభవం వచ్చిందని ఉద్ఘాటించారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఏపీ కార్వాన్ టూరిజం బస్సులను పరిశీలించారు సీఎం. బస్సులో ఉన్న సౌకర్యాలు, వసతులు గురించి సీఎంకు వివరించారు అధికారులు. బస్సులో డైనింగ్ తరహా ఏర్పాట్లు- కూడా ఉంటే బాగుంటుందని సూచించారు సీఎం. ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకుని.. అవసరమైతే మార్పులు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి అందాలను అభివృద్ధి చేయడం ద్వారా నేడు అద్భుతమైన ప్రదేశాలుగా మారాయని వివరించారు. పర్యాటక రంగంలో సుస్థిరమైన మార్పు వచ్చిందని చెప్పడానికి ఏపీ ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. క్యాపిటల్, సోషలిజం, కమ్యూనిజం గురించి చాలా మంది మాట్లాడతారని.. కానీ వాటి గురించి మనకు వద్దని.. మనం టూరిజం గురించి మాట్లాడదామని పిలుపునిచ్చిన ఏ-కై-క నాయకులు చంద్రబాబు అని గుర్తుచేశారు మంత్రి కందుల దుర్గేష్. చంద్రబాబు కారణంగా నేడు రూ.10,644 కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కూడా పర్యాటక రంగానికి నిధులు ఇచ్చి సహకరిస్తుందని తెలిపారు. నేడు కొత్త కొత్త పాలసీల విధానాలను తెచ్చి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేస్తూ.... సరికొత్త పర్యాటక ప్రాంతాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. కార్వాన్ టూరిజం బస్సుల ప్రత్యేకతలను ఇప్పుడు అందరూ చూశారని తెలిపారు. పర్యాటక శాఖలో ఉన్న అధికారుల టీమ్ సమష్టిగా పని చేస్తూ మంచి ఫలితాలను సాధిస్తున్నారని ప్రశంసించారు. తమ వెనుకాల చంద్రబాబు ఉంటూ.. ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నందుకు ఆయనకు పర్యాటక శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్. ప్రపంచ పర్యాటక దినోత్సవం.. ఇదే రోజు 2000 సంవత్సరంలో చంద్రబాబుతో కలిసి ఆయన ఆలోచనలు పంచుకున్నానని ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత నేడు మళ్లీ టూరిజం కొత్త పాలసీని ఏపీలో అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఇప్పుడు చంద్రబాబు ద్వారా టూరిజం గైడ్ లైన్స్‌ను ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. పర్యాటక రాష్ట్రంగా అభివృద్ధి చేసేందుకు అనేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది ఏపీ వ్యాప్తంగా 8 మెగా ఈవెంట్లు-, ప్రతి జిల్లాలో ఈవెంట్లు- నిర్వహించామని తెలిపారు. టూరిజంలో 20శాతం గ్రోత్ తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని.. అదే లక్ష్యంతో పని చేస్తున్నామని నొక్కిచెప్పారు. దేశవ్యాప్తంగా టూరిజం అభివృద్ధిలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేది తమ టార్గెట్ అని ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**స్వామికి డ్రైఫ్రూట్లు, రోజామాలల అలంకారం**

**తిరుమల,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయం కల్పవృక్ష వాహన సేవ నిర్వహించారు. ఛర్నాకోల్ చేతబట్టి రాజమన్నార్ రూపధారిగా దేవదేవుడు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రాత్రి 7గంటల వరకు సర్వభూపాల వాహనసేవ నిర్వహించారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం కల్పవృక్ష వాహన సేవలో మూడు ఆధ్యాత్మిక పుస్తకాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. 'వైదిక విజ్ఞానం' 'జానపదుల ఆధ్యాత్మికత' 'ఆనంద నిలయం' పుస్తకాలను తిరుమల వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవారి ఆలయంలో డ్రైఫ్రూట్లు-, రోజామాలల అలంకారంతో స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ఆలయంలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఫలాలు, పుష్పాలతో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించారు. బాదం, పిస్తా, కుంకుమపువ్వు, వట్టివేరు, పసుపు కొమ్ములు, ఎండు ద్రాక్ష, యాలకులు, తులసి, రోజామాలలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను అలంకరించారు. వివిధ రంగుల పుష్పాలు, ఫలాలు, సాంబ్రాణి, ధూపదీప నైవేద్యాల నడుమ రంగనాయకుల మండపం నూతనత్వాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు కొబ్బరినీళ్లు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణం ఆలపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో వాహనసేవల్లో తిరువీధుల్లో ఊరేగి అలసిపోయే స్వామివారు స్నపనతిరుమంజనంతో సేద తీరుతారని ఆలయ అర్చకులు తెలిపారు. కంకణభట్టర్ వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయంగార్, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# ర్యాలీలతో ప్రాణాలు తీసేస్తున్న నేతలు

**భారీ బలపద్రర్శనలతో సాధించేదేముంది**
**ఆందోళన కలిగిస్తున్న వరుస ఘటనలు**

**చెన్నై,సెప్టెంబర్ 27(జై భీమ్ న్యూస్ ):**

కరూర్ తొక్కిసలాట ఘటనలో క్షతగాత్రుల్లో ఇంకా పదుల కొద్దీ చావుతో కొట్టుమిట్టాడుతున్నారు. మృతుల సంఖ్య భారీగా పెరిగేలా కనిపిస్తోంది. దేశ చరిత్రలో ఓ రాజకీయ పార్టీ ర్యాలీకి వెళ్లి ఇంత మంది చనిపోవడం ఇదే మొదటిసారి కావచ్చు. ఈ నడుమ చాలా తొక్కిసలాటలు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న ఆర్సీబీ పరేడ్ లో తొక్కిసలాటలో 11 మంది చనిపోయారు. అంతకు ముందు పుష్ప-2 ప్రీమియర్స్ కు వెళ్లి రేవతి అనే మహిళ చనిపోయారు. ఆమె కొడుకు ఇంకా బెడ్ మీద నుంచి లేవట్లేదు. జగన్ ర్యాలీలో సైతం ఓ వ్యక్తికారుకింద పడి చనిపోయారు. ఇక సినిమా ఈవెంట్లకు వెళ్లి ఎవరో ఒకరు చనిపోతున్న ఘటనలు లెక్కే లేదు. తొక్కిసలాట ఎక్కడ జరిగినా సరే.. అక్కడ చనిపోయేది మాత్రం సామాన్యులే. సినిమా ఈవెంట్ అయినా.. క్రికెట్ పరేట్ అయినా.. రాజకీయ సభ అయినా సరే.. చనిపోయేది మాత్రం సాధారణ అభిమానులే. హీరోలు, రాజకీయ నాయకులు, క్రికెటర్లు అందరూ బాగానే ఉంటారు. చనిపోయేది వాళ్ల కోసం వెళ్లిన సాధారణ ప్రేక్షకులే. ఒక ఈవెంట్ నిర్వహిస్తున్నప్పుడు ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంత మంది వస్తారు.. అసలు అక్కడ అంత పెద్ద సభ ఏర్పాటు- చేయొచ్చా లేదా.. పోలీసుల సలహాలు ఏంటి అనేవి పాటించాలి కదా. కానీ ఎవరూ పాటించరు. తమ బల ప్రదర్శన చూపించుకోవాలి.. దాన్ని మీడియాలో, సోషల్ మీడియాలో హైలెట్ చేసుకోవాలనే తాపత్రయమే తప్ప.. అభిమానులకు ఇబ్బంది అవుతుందనే విషయం కూడా ఆలోచించట్లేదు. ఆర్సీబీ పరేడ్ కు ఎంత మంది వస్తారనే సమాచారం లేకుండానే పరేడ్ నిర్వహించారు. ఇప్పుడు విజయ్ ఎంత మంది వస్తారనే సమాచారం లేకుండానే ర్యాలీ చేశారా.. తెలిసి కూడా కావాలనే చేస్తున్నారా. ఇదంతా ఎందుకు చేస్తున్నారు.. ఎవరి కోసం చేస్తున్నారు. ప్రజల ప్రాణాల మీదకు వచ్చే ఇలాంటి ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించడం అవసరమా. తొక్కిసలాట ఘటనలు జరుగుతున్నప్పుడు ఆ మాత్రం జాగ్రత్త పడకపోతే ఎలా. అభిమానుల ప్రాణాలంటే మరీ అంత చులకన అయిపోయారా అన్న విమర్శలు వస్తున్నాయి, కొన్ని సార్లు పోలీసులు వద్దని హెచ్చరికలు చేసినా వినట్లేదు. చివరకు పోలీసుల వైఫల్యం అని వాళ్ల మీద నెట్టేయడం సాధారణం అయిపోయింది. ఎంత హీరో అయినా.. సెలబ్రిటీ- అయినా పెద్ద సభలు పెట్టే ముందు ఆలోచిస్తే మంచిదని సూచిస్తున్నారు.

# శ్రీవారి లయ సిబ్బందికి వస్త్రాలు

**అందచేసిన వేమిరెడ్డి దంపతులు**

**తిరుమల,సెప్టెంబర్27(జై భీమ్ న్యూస్ ):**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, ఇతర సిబ్బంది, పోటు సిబ్బంది, వాహనం బేరర్లు, మేళం సిబ్బంది, కల్యాణకట్ట క్షురకులకు శనివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు వస్త్ర బహుమానం అందజేశారు. తిరుమల వైభవోత్సవ మండపంలో ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు చేతుల మీదుగా వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల సిబ్బందికి వస్త్ర బహుమానం అందిస్తున్నట్టు- చెప్పారు. స్వామివారి కృపతో సిబ్బందికి వస్త్ర బహుమానం అందించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామకృష్ణ, పోటు- పేష్కార్ శ్రీ మునిరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్
POWER OF PEOPLE



# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు

**కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్**

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.




# ది ప్యారడైజ్ మూవీలో మోహన్‌బాబు

కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు- చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు-... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. తిరుగుబాటు-, నాయకత్వంతో పాటు- తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు- ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.

# గాడ్ ఆఫ్ ఫియర్...దేవర-2 పై అధికారిక ప్రకటన

యంగ్ -టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ- జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడించింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది. అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.





# శరవేగంగా లెనిన్ చిత్రీకరణ

**శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే**

అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.

